# ఎనరోల్‌మెంట్

**1. ఇ.హెచ్.ఎఫ్.ను ఎలా చేరుకోవాలి ?**

ఈ పథకంలో చేరాలంటే మీకు ఒక ఆరోగ్య కార్డు ఉండాలి. (www.ehf.gov.in ) వెబ్ సైటులో ఉన్న సూచనల ప్రకారం ఈ ఫారం సమర్పించి మీరు నమోదుకావాలి. అలా చేసిన తరువాత మీకు ఆరోగ్య కార్డు అందుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎన్ కోలెడ్ ఆసుపత్రులు ద్వారా ఈ పథకం ప్రయోజనాలు పొందేందుకు లబ్ధిదార్లకు వీలు కలుగుతుంది.

**2. నమోదుకు (ఎన్‌రోల్‌మెంట్) ఆధార్ నెంబర్ తప్పనిసరి కాని చాలామంది ఉద్యోగులకు ఆధార్ కార్డులు లేవు వారు ఏవిధంగా ఎన్‌రోల్ అవుతారు ?**

ప్రత్యేకంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఆధార్ కార్డులు జారీకీ ఆధార్ సెంటర్లు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరా శాఖను, జిల్లా కలెక్టర్లను ఆదేశించింది . ఆధార్ కార్డు నెంబరు ఉన్న ఉద్యోగులు ఈ పథకం లో నమోదుకు అర్హులు అవుతారు.దరఖాస్తులు ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ నెంబరు పూర్తి చేసే విధానం పై సూచనలుచదవండి.

**3. ఈ పథకం క్రింద ఒక ఉద్యోగి ఎన్‌రోల్ కాకపోతే , ఆ పథకానికి విరాళం చెల్లించవచ్చా?**

ఉద్యోగి ఈ పథకంలో ఎన్‌రోల్ అ యినా, అవకపోయినా ఈ విషయంలో నిమిత్తం లేకుండా వేతన చెల్లింపు అధికారికి (డి.డి.ఓ) స్థాయిలో వేతన స్కేలు ఆధారంగా విరాళం మినహాయింపు జరిగిపోతుంది. తమ స్వంత ప్రయోజనం కోసం ఈపథకంలో ఉద్యోగి చేరడం తప్పనిసరి.ఎందుకంటే ఉద్యోగి విరాళం జీతం నుండి క్రమం తప్పకుండా మినహాయింపు జరుగుతుంది.

**4. ఈ పథకంలో కుటుంబం అంతటికి ఒక కార్డు రేషన్ కార్డు మాదిరిగా ఇవ్వడం జరుగుతుందా ?**

లేదు. ఉద్యోగికి, అతని కుటుంబ సభ్యులకుకార్డు వ్యక్తిగతంగా జారీ చేయబడతాయి ఇందుకోసం ఐ.సి.ఎ.ఒ. పద్దతిలో తీసిన ఉద్యోగి, అతని పై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు పాస్‌పోర్టు సైజు ఫోటోలు తీయించుకొని అప్‌లోడ్ చేయాలి. విధేశియానానికి దరఖాస్తు చేసే పాస్ పోర్ట పెట్టే దరఖాస్తు పై ఐ.సి.ఎ.ఒ. పద్దతిలో తీసినఫోటోలను అతికించడం జరుగుతుంది ఫోటోగ్రాఫర్ కి ముందుగానే ఈ విషయాన్ని చెప్పాలి.

**5. భార్యాభర్తలిద్దరు ప్రభుత్వ ఉద్యోగులయితే విరాళం ఎవరు కట్టాలి ?**

భార్యభర్తలిద్దరు ప్రభుత్వ ఉద్యోగులైతే, సర్వీసు పెన్షన్‌దారులు అయినా, ఇద్దరు ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ నిధికి విరాళం చెల్లించాల్సిందే. ఎన్‌రోల్‌మెంట్ సమయంలో వారి పై ఆధారపడిన కుటుంబ సభ్యులను వారు ఇరువురు పంచుకోవచ్చు

# ప్రయోజనం

**1. ప్రయోజనం ఎంత ఉంటుంది ?**

జాబితాలోని చికిత్సల వివరాలను వెబ్ సైటులో పరిశీలించి తెలుసుకోవచ్చు.అన్ని వ్యాధులుఅంతకుముందునుంచి ఉన్న వ్యాధులు కూడా మొదటి రోజు నుండి కలర్ చేయబడతాయి. ప్యాకేజిలో భాగంగా ఆసుపత్రిలో చేరిన దగ్గర నుండి డిస్‌చార్జ్ అయిన 10 రోజుల తర్వాత వరకు వైద్యం అందించాలి.

**2. ఆర్థికపరమైన కవరేజ్ ఎంత ?**

ఇ.హెచ్.ఎఫ్. పథకం క్రింద కుటుంబానికి సంవత్సరానికి భీమా సొమ్ము 3 లక్షలు విధానంలో ఉంది. ఇ.హెచ్.ఎఫ్. ను ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనార్లు 40 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం 60 శాతం నిధులు సమకూర్చి సంయుక్తంగా నిధిగా నిర్వహిస్తారు. ఎన్‌రోల్‌మెంట్ విరాళం తప్పనిసరి. భార్యభర్తలిరువురు ఉద్యోగులుసర్వీసు పెన్షన్‌దారులైతే ఎన్‌రోల్‌మెంట్ విరాళం ఇద్దరికి తప్పనిసరి, ఎటువంటి పరిస్థితుల్లోను ఆధారపడ్డ కుటుంబ సభ్యుల పేర్లు డిక్లరేషన్‌ను అంగీకరించరు.

**3.ఆర్థిక పరమైన కవరేజ్ 3 లక్షల వైద్యం ఖర్చు పెరిగితే కవరేజ్ పెంచుతారా?**

అవును ప్రత్యేక మిగులు నిధి నుంచి అవసరమైన నిధులను అదనంగా అందుబాటులో ఉంచుతారు 3లక్షలు భీమా మొత్తం దాటిపోయిందని వైద్యం ఆపుచేసే అవకాశం లేదు.

**4. ప్రస్తుత ఆరోగ్యశ్రీ కార్డుదారులకు, ఇ.హెచ్.ఎఫ్. పథకం క్రింద ఆరోగ్య కార్డు పొందిన ఉద్యోగులకు వైద్యం అందించడం, సౌకర్యాల కల్పన, ఖర్చయ్యే సొమ్ము పై సీలింగ్‌లలో ఉన్న వ్యత్యాసాలు ఏమిటి ?**

ఆరోగ్యశ్రీ పథకంలో భీమా సొమ్ము సంత్సరానికి 2 లక్షలు అందులో 938 రకాల చికిత్సల కవర్ అవుతాయి ఇ. హెచ్.ఎఫ్. పథకం క్రింద ఉద్యోగులకు కుటుంబానికి సంవత్సరానికి భీమా సొమ్ము 3 లక్షలు 2 వేల చికిత్సలు ఇందులో కవర్ అవుతాయి అవసరాన్ని బట్టి అదనపు నిధులు అందచేస్తాయి.

**5. ఇ.హెచ్.ఎఫ్. పథకం నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు ఉద్దేశించింది. అవుట్ పేషంట్ విభాగానికి ఇది వర్తిస్తుందా ?**

లేదు ఒ.పి అందుబాటులో లేదు కాని,కోణదీర్ఘకాలిక వ్యాధులు అయిన మధుమేహం, రక్తపోటు వంటివి కవర్ అవుతాయి.